క్లుప్తంగా

నిధులు మంజూరు



ప్రొసీడింగ్‌ని అందజేస్తున్న బుచ్చన్న

కుంటాల: మండలంలోని ఓలా గ్రామ వాల్మీకి బోయ నూతన సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం జెడ్పీ నిధులు రూ.2.50 లక్షలు మంజూరు చేసింది. సంబంధిత ప్రొసీడింగ్‌ని కాంగ్రెస్ నాయకుడు కొత్తపల్లి బుచ్చన్న ఆదివారం సంఘ సభ్యులకు అందజేశారు. నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్, దిగంబర్, అధ్యక్షులు సాయన్న, కోశాధికారి వెంకటరమణ, సభ్యులు రఘురాం శంకర్, శ్రీనివాస్, రాములు, సుమన్, నగేశ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా తాతాయిల పండుగ



పూజలు చేస్తున్న మహిళలు

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే)లో వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం తాతాయిల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు తాతాయిల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.

సారంగపూర్: మండలంలోని ధని, జామ్, బోరిగాం, చించోలి(బి) తదతర గ్రామాల్లో కుమ్మరులు మట్టితో తయారు చేసిన తాతాయిల విగ్రహాలను ఊరేగింపుగా వెళ్లారు. గ్రామ పొలిమేరల్లో ఆలయాల్లో ప్రతిష్ఠించి ప్రజలు పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే ఆలయాల వద్ద వన భోజనాలు చేశారు. గ్రామాల వీడీసీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు.

'ప్రైవేట్ వ్యక్తులు సర్వే చేస్తే చర్యలు'

ఖానాపూర్: డబుల్ బెడ్రూం ఇళ్లలో లబ్ధిదారుల అర్హతపై ప్రైవేటు వ్యక్తులు సర్వే చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో నిర్మల్ ఆర్డీవో ద్వారా సర్వే చేశారని తెలిపారు. ప్రజలు ఎలాంటి అయోమయానికి గురికావొద్దని, వ్యక్తిగత సమాచారం ఆధార్, బ్యాంక్ తదితర వివరాలు ఎవరికి ఇవ్వవద్దని సూచించారు.

రక్తదానం



బాబుతో ఆరోగ్య కార్యకర్త శివ కృష్ణగౌడ్

లక్ష్మణచాంద: ఆపద సమయంలో రక్తదానం చేశాడు. మండలంలోని పార్‌పెల్లికి చెందిన గర్భిణి దేశెట్టి సావిత్రి రెండవ కాన్పు కోసం ఆరోగ్య కార్యకర్త శివక్రిష్ణగౌడ్ నిర్మల్‌లోని ప్రసూతి ఆస్పత్రికి తీసుకెళ్లాడు. గర్భిణికి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. అక్కడే ఉన్న శివకృష్ణగౌడ్ రక్తదానం చేశాడు. దీంతో సావిత్రి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.

వర్షం కోసం పూజలు



ఆలయానికి వెళ్తున్న రైతులు

కుంటాల: మండలంలోని లింబా(కే), పెంచికల్‌పాడ్ గ్రామాల్లో వర్షం కోసం రైతులు ఆదివారం పూజలు నిర్వహించారు. డప్పు, వాయిద్యాలతో ఆలయాలకు వెళ్లి గోదావరి జలాలతో అభిషేకించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.



శివాజీచౌక్‌లో రహదారి పక్కన..



రవినగర్‌లో..



ఇంద్రనగర్‌లో..



శాంతినగర్ చౌరస్తాలో..

డ్రెయినేజీల్లో 'పూడిక' తీయరూ..

జిల్లాకేంద్రంలోని ప్రధాన రహదారికి పక్కన ఉన్న డ్రెయినేజీలో చెత్తాచెదారం పేరుకుపోయింది. పూడికతీత తొలగించకపోవడంతో మురుగునీరు నిలిచి ఉంటోంది. వర్షం కురిస్తే మురుగునీరు రోడ్లపై చేరడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. కొన్నిచోట్లడ్రెయినేజీపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి డ్రెయినేజీలో పూడిక తొలగించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

పల్లెల్లో నిఘా నేత్రాలు



ఉమ్రి(కే) పంచాయతీ కార్యాలయంలో సీసీటీవీ ఫుటేజీ

- సీసీ కెమెరాల ఏర్పాటు
- ముందుకొస్తున్న గ్రామస్తులు
- నేరాలు నియంత్రించవచ్చంటున్న పోలీసులు

తానూరు: పట్టణాల్లో ఒకప్పుడు సీసీ కెమెరాలు ఉండేవి. ప్రస్తుతం నిఘా నేత్రాలు పల్లెలకూ చేరాయి. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రించవచ్చునని పోలీసులు చెబుతున్నారు. గ్రామస్తులు ముందుకొచ్చి వీటిని ఏర్పాటు చేసుకుంటున్నారు. కమిటీ సభ్యులు, పంచాయతీ పాలకుల ఆధ్వర్యంలో నిఘా నేత్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. 24 గంటలపాటు గ్రామాల్లో ఏం జరుగుతుందో రికార్డువుతోంది. అపరిచితులు, దొంగలు ఎవరైన వస్తే ఆ దృశ్యాలను బంధించి చూపిస్తుంది.

గ్రామాల్లో అవగాహన

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసు సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తానూరు మండలంలోని హంగిర్గా, ఉమ్రి(కే), బామ్ని, బెల్‌తరోడా, తానూరు, భోసి గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వ్యాపారులు, గ్రామ కమిటీ సిబ్బందికి వివరించడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. దీని ద్వారా అపరిచితుల కదలికలు, వచ్చిన వారి వివరాలను సీసీ ఫుటేజీ ద్వారా గుర్తించడం లాభదాయకంగా మారింది. ఎక్కడ చోరీ జరిగిన సీసీ ఫుటేజీ ద్వారా వివరాలను సేకరించి పట్టుకుంటున్నారు.

సీసీ ఫుటేజీలతో పట్టుకున్న నేరస్తులు

- తానూరులోని విఠలేశ్వర కాలనీలో ఫిబ్రవరి 2019లో ఓ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు సీసీ ఫుటేజీలతో నేరస్తులను పట్టుకున్నారు.
- బెల్‌తరోడా గ్రామంలో కిరాణా షాపులో గతేడాది దొంగతనం జరిగింది. సీసీ ఫుటేజీతో దొంగను పోలీసులు పట్టుకుని రిమాండ్ తరలించారు.
- గత మూడు నెలల క్రితం జౌలా(బి) గ్రామానికి చెందిన ఓ రైతు గేదె చోరీకి గురైంది. తానూరులో సీసీ ఫుటేజీతో పోలీసులు నేరుస్తులను పట్టుకున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులు, కమిటీభ్యులకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నాం. కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుతున్నాయి. అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా కమిటీ సభ్యులు, గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నాం.

– సందీప్, ఎస్సై

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



లక్ష్మణచాందలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



భైంసాటౌన్: క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు



మామడలో..

భైంసాటౌన్/లక్ష్మణచాంద/మామడ/సోన్/సారంగపూర్: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీకి మంత్రివర్గ నిర్ణయం ప్రకటించడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం భైంసాలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నెరవేర్చిందని మాజీ ఎమ్మెల్యే బి.నారాయణ్‌రావు పటేల్ తెలిపారు. బ్లాక్ కమిటీ చైర్మన్ శంకర్ చంద్రే, ఓం ప్రకాశ్ లడ్డా, ముత్యం రెడ్డి, రాంచందర్ రెడ్డి, భైంసా మండల అధ్యక్షులు ఎంఏ లతీఫ్, సాహెబ్ రావు, తదితరులు ఉన్నారు.

- లక్ష్మణచాందలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాజేశ్వర్, జెడ్పీటీసీ రాజేశ్వర్, నాయకులు అట్ల రవీందర్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్, లింగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిన్న రాంరెడ్డి, గంగాధర్, గంగాధర్‌గౌడ్, రాజేశ్వర్, రవి ఉన్నారు.
- మామడలో రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ మండల కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఏనుగు లింగారెడ్డి, గంగారెడ్డి, బాపయ్య, వికాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.
- సోన్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ, శ్రీహరిరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్‌రెడ్డి, మోహినొద్దీన్, గడ్డం స్వామి, రాజనర్సింహారెడ్డి, లింగన్న, బండి లింగన్న, గాండ్ల సురేశ్, పెద్ద లస్మన్న, మేక ప్రేమ్, అంబేకర్ ప్రసాద్, కాంతయ్య, గంగారెడ్డి, సాయన్న ఉన్నారు.
- సారంగపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య, నాయకులు రాజ్‌మహ్మద్, ముత్యంరెడ్డి, నర్సారెడ్డి, విలాస్‌రావు, నారాయణరెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్ ఉన్నారు.



సారంగపూర్‌లో..



సోన్‌లో..

ఘనంగా శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



ఖానాపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



కడెం: వేడుకల్లో బీజేపీ నాయకులు



సోన్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



లోకేశ్వరం మండలం కిష్టాపూర్‌లో..

ఖానాపూర్/సోన్/కడెం/లోకేశ్వరం/కుభీర్: భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్‌లోని అర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం ఆవరణలో ఆయన చితపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యామాప్రసాద్ సేవలను కొనియాడారు. నాయకులు అంకం మహేందర్, టేకు ప్రకాశ్, పడాల రాజశేఖర్, తోకల బుచ్చన్న, ఆకుల శ్రీనివాస్, డీ మల్లయ్య, గిరి, ఉపేందర్, రమేశ్, గోపాల్‌రెడ్డి, అనిల్‌రావు, సత్యవతి, రవి, తదితరులు ఉన్నారు.

- సోన్‌లో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని (బలిదాన్ దివాస్) సందర్భంగా బీజేపీ నాయకులు ఆదివారం ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్, హరీశ్‌రెడ్డి, ముత్కపల్లి నరేశ్, మార గంగారెడ్డి, గడ్డం నర్సయ్య, దాసరి శ్రీనివాస్, అమృత్, వెంకటేశ్, రాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.
- కడెంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్, నాయకులు సత్తెన్న యాదవ్, ముక్కెర గంగాధర్, ముల్కి కృష్ణ, తిరుమల్, మోహన్‌నాయక్, యాతం రాజు, రామన్న, భూమన్న, రంజిత్ తదితరులు ఉన్నారు.
- లోకేశ్వరం మండలం కిష్టాపూర్‌లో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద పూలమాల వేశారు. ముథోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, బీజేపీ నాయకులు శ్రీకాంత్ గౌడ్, మహేశ్‌గౌడ్, సురేందర్, ధర్మపురి, సంతోష్, సాయికుమార్ ఉన్నారు.
- కుభీర్‌లో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్)ని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఏశాల దత్తాత్రి, డి.లింగన్న తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా ఉర్సు



నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ కాలనీలో హజరత్ సోఫి అహ్మద్ అలీషా ఖాద్రీ (ఉర్సు షరీఫ్) ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి ముస్లింలు తరలివస్తారని పేర్కొన్నారు. వారి కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

ముధోల్ : మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో ఆరుష్ పిల్లల హాస్పిటల్ వైద్యుడు నరేశ్ బందెల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 150 మంది పిల్లలకు పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్‌లో వర్షం

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో ఆదివారం వర్షం కురిసింది. శనివారం ఖానాపూర్‌లో 21 మి.మీ వర్షపాతం నమోదైందని తహసీల్దార్ శివరాజ్ తెలిపారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు వ్యవసాయ పనులపై దృష్టి పెట్టారు.

ఆలయాల్లో పూజలు



భీమన్న ఆలయానికి వెళ్తున్న గ్రామస్తులు



కుంటాల: పూజలు చేస్తున్న భక్తులు



పాక్‌పట్లలో గంగనీళ్లతో ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు



ధర్మోరాలో ఊరేగింపుతో వెళ్తున్న భక్తులు

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో భీమన్న పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం డప్పువాయిద్యాలతో భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని రైతులు, గ్రామస్తులు సుఖసంతోశాలతో ఉండాలని వేడుకున్నారు.

గజ్జలమ్మ ఆలయంలో పూజలు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, పల్లకిసేవ, అర్చన, పల్లకిసేవలో భక్తులు పాల్గొన్నారు. ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

పెద్దమ్మతల్లి పండుగ

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ పెద్దమ్మతల్లి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వీడీసీ ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు. ఏటా ఖరీఫ్‌కు ముందు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు.

గ్రామదేవతలకు జలాభిషేకం

సోన్: మండలం కేంద్రంలో గల కట్ట మైసమ్మ, న్యూవెల్మల్, పాక్‌పట్ల గ్రామాల్లో గంగనీళ్లతో ఆదివారం గ్రామదేవతలకు జలాభిషేకం చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో డప్పువాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలతో గోదావరి నదికి వెళ్లి గంగాజలాన్ని తీసుకువచ్చారు. అనంతరం ఊరిబయట కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలు చేశారు. వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్: వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సల్లంగా ఉండాలంటూ ఆదివారం దిలావర్‌పూర్‌తోపాటు బన్సపల్లి, తదితర గ్రామాల్లో గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. గోదావరి పరీవాహక ప్రాంతానికి వెళ్లిన గ్రామస్తులు గడముంతల్లో గంగాజలాన్ని తీసుకువచ్చారు. దిలావర్‌పూర్ పోచమ్మ ఆలయంలో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు తరలిరావడంతో ఆలయం వద్ద సందడి నెలకొంది.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం: మండలంలోని వట్టోలి, ధర్మోరా, పంచగుడి, గొడిసెరా తదితర గ్రామాల్లో ఆరెల్లి మైసమ్మ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ముత్యాలమ్మ, మహాలక్ష్మి మందిరం వద్దకు గ్రామస్తులు, భక్తులు ఊరేగింపుతో వెళ్లి పూజలు చేశారు. గోదావరి నది నుంచి జలాలు తీసుకువచ్చి గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. వర్షాలు కురవాలని మొక్కు చెల్లించుకున్నారు. వీడీసీ సభ్యులు గంగాధర్, మంద లింగన్న అజీబోద్దిన్ పటేల్, సాయన్న, మాజీ సర్పంచులు ఎల్లన్న, శారద, సౌజన్య ఉన్నారు.

సన్మానం

నిర్మల్‌టౌన్: మహాగాం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్ కాలనీకి చెందిన గొండ శంకర్ దంపతులను వారి నివాసంలో ఎన్టీఆర్ మార్క్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. అధ్యక్షుడు భూసారపు గంగాధర్, ప్రధాన కార్యదర్శి శివరాం వెంకటేశ్, కోశాధికారి సదయ్య, రాజేశ్వర్, సుధాకర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, భూషణ్‌రెడ్డి, పద్మనాభం, రవీందర్, సాయినాథ్, శంకర్ పాల్గొన్నారు.